ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను.
నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305



తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
బుధవారం 27 మార్చి 2024
పేజీలు 8

# పొరుగు రాష్ట్రాల ధాన్యం రాకుండా

# గట్టి నిఘా

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

## అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద విస్తృత తనిఖీలు



**నిజామాబాద్, ప్రజాజ్యోతి, మార్చి 26 :** యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యం సేకరించేందుకు ప్రభుత్వపరంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో, పొరుగు రాష్ట్రాల నుండి ధాన్యం నిల్వలు రాకుండా గట్టి నిఘా ఉంచుతామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయమై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి మంగళవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం సేకరణ కోసం జిల్లాలో చేపడుతున్న చర్యల గురించి సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. ప్రస్తుత రబీ సీజన్ కు సంబంధించి 06 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలు సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. గతేడాది జిల్లాలో 460 కేంద్రాలు కొనసాగగా, ప్రస్తుతం 466 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సన్నాహక సమావేశాలు నిర్వహించి దిశానిర్దేశం చేశామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల రైతులందరికీ కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా ఆయా ప్రదేశాలను గుర్తించడం జరిగిందన్నారు. ఎలాంటి ఒడిదుడుకులకు తావులేకుండా కేంద్రాలు సాఫీగా కొనసాగేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతోనూ



మిగతా 2లో..

# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా కృషి చేయాలి

## ఏప్రిల్ 01 నుండి అందుబాటులోకి కొనుగోలు కేంద్రాలు

## రైతులు ఏ దశలోనూ ఇబ్బందులు పడకూడదు

## సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్




**నిజామాబాద్, ప్రజాజ్యోతి, మార్చి 26 :** యాసంగిలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు అంకితభావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలని అన్నారు. రబీ వరి ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో

మిగతా 2లో..

# సేవలో ముందు ఉండాలి

## జేసీ అంకిత్



**నిజామాబాద్, ప్రజాజ్యోతి, మార్చి 26 :** జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డి యో కాన్ఫరెన్స్ సమావేశ మందిరము రూమ్ నెంబర్ 1 2 1 నందు మహిళా శిశు సంక్షేమ శాఖా ఆధ్వర్యములో పోషణ్ పక్వాడా సందర్భముగా సమన్వయ సమావేశము ఏర్పాటు చేయడము జరిగినది. ఈ సమావేశానికి అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అంకిత్ ముఖ్య అతిదిగా హాజరై పోషణ పక్వాడా సందర్భముగా మార్చి 9 వ తేదీనుండి మార్చి 23 వ తీదీ వరకు అంగన్వాడి కేంద్ర స్థాయి ,మండల స్థాయి

మిగతా 2లో..

# ట్రాఫిక్ రూల్స్ పై అవగాహణ

## ట్రాఫిక్ ఏ.సి.పి సూచనలు




**నిజామాబాద్ క్రైమ్, ప్రజాజ్యోతి, మార్చి 26 :** నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవర్, ఆదేశాల మేరకు నేడు ఉదయం 11:00 గంటల సమయంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం యందు నిజామాబాద్ ట్రాఫిక్ పోలీస్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో లి" ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహణ కార్యాక్రమం "లి నిర్వహించగా గౌరవ ముఖ్య అతిదులుగా ట్రాఫిక్ ఏ.సి.పి శ్రీ టి. నారాయణ గారు హజరుకావడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏ.సి.పి గారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రజల మన్ననలు పొందాలని, ఆటోలు లైసెన్స్ లేని వారికి ఆటోలు అద్దెకు ఇవ్వరాదని,

మిగతా 2లో..

# నిజామాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కుంట రమేష్ రెడ్డి

## రైతులకు సేవ సేవ చేసే అదృష్టం రావడం నా పూర్వజన్మ సుకృతం..

## డి సి సి బి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక..



మిగతా 2లో..

# ఈవిఎం స్ట్రాంగ్ రూమ్లను పరిశీలించిన తహసీల్దార్...



**బోధన్ మర్చ్ 25(ప్రజా జ్యోతి )**
బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గల విజయ మేరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈవిఎం స్ట్రాంగ్ రూమ్లను బోధన్ తహసీల్దార్ గంగాధర్ మంగళవారం సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ వరుణ్, సిబ్బంది ఉన్నారు.

# ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ



**మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 26**
మాక్లూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం అధికారులు 15 వ,విడత మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి హాజర య్యారు. మండలంలోని 32 గ్రామ పంచాయతీల పరిధిలో 2002 నుంచి 2023 సంవత్సరం వరకు చేపట్టిన ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహిం చారు. ఉపాధి హామీ పనుల్లో పని చేయని కూలీల పేర్లను గుర్తించడం జరిగింది.పని చేయని వారి పేర్లు రాయడంతో పనికి వచ్చే కూలీలు నష్టపో యారని అధికారులు గుర్తించారు.ఇలాంటి పొర పాట్లు జరగకుండా చూసుకోవాలని శిక్షణ కలెక్టర్ అధికారులకు సూచించారు.బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎన్ఎంఎస్ పై అవగాహన పెంచుకోవాలని ఆమె పేర్కొన్నారు.కూలీలకు రావాల్సిన డబ్బులు అందించే విధంగా కృషి చేస్తామ ని వెల్లడించారు.కొత్త వారికి జాబ్ కార్డ్ త్వరగా అందేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ అధికారి సాయగౌడ్, డివిఓ నారాయణ,ఎంపిడిఓ క్రాంతి,ప్రోగ్రాం మేనేజర్ అశోక్ కుమార్,ఎస్టిఏం దత్తు,ఎస్ఆర్పి రాఘవులు,ఏపిఓ ఓంకార్, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృత దేహం లభ్యం

**మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 26**
మండలంలోని దర్మోర గ్రామ చెరువులో గుర్తు తెలియని మృత దేహం లభ్యమైందని ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు.మృతునికి సుమారు 40 సంవత్సరాలు ఉండచ్చుని,మృతుడు ఎరుపు రంగు నలుపు గీతలతో కూడిన ఫుల్ షర్ట్,బ్లూ కలర్ నైట్ ప్యాంటు కలదు.ఆచూకీ తెలిసిన వారు స్థానిక పోలీస్ స్టేషన్ లో సంప్రదించలన్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుధీర్ రావు పేర్కొన్నారు.



# ఎన్ ఎస్ యూ ఐ ఆధ్వర్యంలో క్రీడా కార్యక్రమాలు ప్రారంభం



తెలంగాణ యూనివర్సిటీ **ప్రజా జ్యోతి మార్చి 26:** తెలంగాణ విశ్వవిద్యాలయంలో "నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా" 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కొని యూనివర్సిటీ NSUI కమిటీ ఆధ్వర్యంలో క్రీడా కార్యక్రమాలను ముఖ్యఅతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ రిజిస్టర్ M యాదగిరి సార్ గారు ప్రారంభించడం జరిగింది. యాదగిరి సారు గారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల వికాసానికి చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమైన అని ఆయన అనడం జరిగింది అదేవిధంగా. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ దత్త హరి సార్ గారు విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థుల భవిష్యత్తుకు క్రీడలు కూడా భాగమేనని ఆయన అనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనివర్సిటీ NSUI అధ్యక్షులు కోమిర శ్రీశైలం మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల్లో నైపుణ్యం మరియు ఆరోగ్యానికి క్రీడలు ప్రధానమైనవిని అదేవిధంగా విద్యార్థులలో స్నేహభావాన్ని ఈ క్రీడా కార్యక్రమాలు కలగజేస్తాయని ఆయన అనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ సార్ గారు అదేవిధంగా యూనివర్సిటీ కమిటీ నాయకులు రాజేందర్ సాగర్ నాయక్ నిరంజన్ శ్రీకాంత్ విజయ్ కుమార్ అశ్విన్ అనిల్, నవీన్ మరియు అనిల్ నంద తదితరులు పాల్గొనడం జరిగింది.

# కోటగిరి మండల కేంద్రంలో చలివేంద్రం ప్రారంభోత్సవం






**కోటగిరి, మార్చ్26, ప్రజా జ్యోతి.**
కోటగిరి మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద ఎండాకాలం ప్రజల దాహాన్ని స్వేద తీర్చడం కోసం అభయ హస్తం ఫౌండేషన్ మాజీ సర్పంచ్ బర్ల గంగారం మంగళవారం ఏర్పాటు చేసినటువంటి చలివేంద్రాన్ని కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షాహిద్ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొత్తపల్లి ప్రాథమిక సహకార సంఘ అధ్యక్షులు సునీల్ కుమార్ చౌదరి మాట్లాడుతూ మండల కేంద్రంలో అభ్యాసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం చాలా పెద్ద నిర్ణయం అన్నారు ఫౌండేషన్ తరపున ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తామన్నారు వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు దాహం తీర్చడం ప్రధాన కర్తవ్యం అని అభయస్తం ఫౌండేషన్ స్వార్థకం చేసుకోవడం వివిధ రకాల సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమానికి కృషి చేసిన మాజీ సర్పంచ్ బర్ల గంగారం వారి కుమారులు బర్ల మధుకర్ వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా బర్ల మధుకర్ మాట్లాడుతూ మండల కేంద్రానికి ప్రతి గ్రామం నుంచి ప్రజలు ఎక్కువగా వస్తారని ప్రజలకు వడదెబ్బ తగలకుండా ఉండటానికి ప్రజలకు దాహాన్ని తీర్చిన వారం అవుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షాహిద్, ఎంపీటీసీ కొట్టం మనోహర్, ఎంపీపీ వల్లేపల్లి సునీత శ్రీనివాస్ రావు, శివరాజ్ దేశాయ్, కొల్లూరు కిషోర్, మాజీ ఎంపీటీసీ సలీం, కొత్తపల్లి సహకార సంఘం అధ్యక్షులు సునీల్ కుమార్ చౌదరి, కప్ప గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సజవుగా సాగిన బోధన్ మండల సమవేశం



**బోధన్ మర్చ్25(ప్రజా జ్యోతి )**
బోధన్ మండల్ పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ బుద్దె.సావిత్రి రాజేశ్వర్ అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. సర్పంచ్ లు లేకపోవడం తో సమావేశం సాదా సిదా గా జరిగింది.ఎంపీటీసీ సభ్యులు కొన్ని గ్రామాలలో బోర్ల లలో నీళ్లు తగ్గడం తో తాగునిటీ సమస్య ఏర్పడుతుంది అని వాపోయారు.ఎంపీపీ మాట్లాడుతు ప్రభుత్వం నీటి కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఇండ్ల నిర్మాణం మరియు ప్రభుత్వ పనులకు ఇసుక అవసరం ఉన్న అధికారులకు అడిగిన ఇవ్వడం లేదని, ఎన్నికల కోడు ఉందని అధికారులు తెలుపుతున్నారని ఎంపీపీ అన్నారు.బహిరంగ మార్కెట్ లో టన్నుకు 1200 రూపాయలు రేటు పలుకుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అధికారులు సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలోవైస్ ఎంపీపీ కోట. గంగారెడ్డి,ఎంపీడీఓ జగదీష్ జాదవ్, బోధన్ ఎం ఆర్ ఓ గంగాధర్, ఎంపీఓ మధుకర్, ఎంపీటీసీ సభ్యులు, సహకార సంగం చైర్మన్ లు, గ్రామ పంచాయతీ ఇంచార్జి లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండ చుడలి మజి మంత్రి సుదర్శన్ రెడ్డి



**బోధన్ మర్చ్ 25(ప్రజా జ్యోతి )**
వేసవికాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి తెలిపారు. బోధన్ పట్టణ శివారులోని బెలాల్ చెరువును మంగళవారం ఆయన పరిశీలించారు. చెరువులో ఉన్న నీటి సామర్థ్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక రైతులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిజాంసాగర్ ప్రాజెక్టు అధికారి తో ఫోన్లో మాట్లాడి బెలాల్ చెరువు తోపాటు అలీ సాగర్ ప్రాజెక్టు నింపేందుకు నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. నీరు వృధా పోకుండా తక్కువ క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ బోధన్ పట్టణానికి తాగునీటి వరప్రదాయని అయినటువంటి బిలాల్ చెరువులో ప్రస్తుతం నీటిమట్టం 9:30 అడుగులు ఉందని తెలిపారు. ఇప్పటికే ఎండలు తీవ్రమవుతుండటంతో నీటి ఆవిరి పెరిగి చెరువులో నీటిమట్టం తగ్గిపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీంతో నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి బోధన్ తాగునీటి అవసరాల నిమిత్తం నీటిని విడుదల చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. బిలాల్ చెరువుతోపాటు జిల్లాలోని ఆయా ప్రాంతాలలో ఉన్న చెరువులలో గుర్రపు డెక్క పెరిగిపోయిందని తెలిపారు. గుర్రపు డెక్క నివారణకు అవసరమైన నూతన టెక్నాలజీ ద్వారా చర్యలు చేపట్టేందుకు అధికారులు దృష్టి సాధించాలని, జిల్లా కలెక్టర్ సైతం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట టిపిసిసి ఉపాధ్యక్షుడు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హాందాన్, డి ఈ లోక్ నాయక్, కౌన్సిలర్ లు తూము శరత్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ధూళిపాళ పౌల్, ఇంద్రకరణ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాషా మొయినుద్దీన్, నాయకులు గంగా శంకర్, నాగేశ్వర రావు, నరేందర్ రెడ్డి, రవీందర్, ఇబ్రహీం, సంజీవ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కాంగి'రేసు'లో అభ్యర్థుల వేట

## పోటికై ఇతర పార్టీల నేతలు సిద్ధం పరిశీలనలో బీసీ నేత పేరు టికెట్ తమకే వస్తుందంటూ ఆశావాహుల ధీమా

**నిజామాబాద్ , మార్చి 26( ప్రజా జ్యోతి )**
నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్‌లో ఇప్పుడు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి టికేట్ వార్ నడుస్తుంది. సర్వేల ఆధారంగా వెళ్లాలని కొందరు అంటుంటే సీనియారిటీకి పెద్ద పీట వేయాలని మరికోందరు పట్టుపడుతున్నారు. నిజామాబాద్ ఎంపీ టికెట్. కాంగ్రెస్ రెండు లిస్ట్?లను ప్రకటించిన ఇప్పటికీ నిజామాబాద్?పై క్లారిటీ లేకపోవడానికి కారణం అదే అంటున్నారు నాయకులు. జూనియర్ వర్సెస్ సీనియర్?లో పట్టు ఎవరికని,జిల్లా నేతల మద్దతు ఎవరికుంటుందని,నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎంపిక ఇప్పుడు పార్టీ అధిష్టానానికి పెద్ద టాస్క్?గా మారింది. రెండు సార్లు సీఈసీ మీటింగ్ జరిగినా నిజామాబాద్ అభ్యర్థిత్వంపై ఎటువంటి క్లారిటి రాలేదు. రెండో లిస్ట్? ప్రకటించిన అందులో నిజామాబాద్ లేకపోవడంతో ఉత్కంఠ రోజురోజు?కు పెరుగిపోతుంది. ఇక ఇప్పటికే పలు పేర్లు వినిపించినప్పటికీ వారి విషయంలో క్లారిటికి రాలేకపోతుంది కాంగ్రెస్ అధిష్టానం.కాంగ్రెస్‌లో నిజామాబాద్ ఎంపీ సీటు హాట్ కేక్‌లా మారుతుంది . ఇక్కడ అభ్యర్థిని ఏఐసీసీ పెండింగ్‌లో పెట్టడంతో ఆశావహుల చూపు ఈ స్థానంపై పడింది. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిని ఖరారు చేసిన కాంగ్రెస్ అధిష్టానం నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి విషయంలో ఆచి తూచి వ్యవహరిస్తోంది. ఇక నిజామాబాద్ పార్లమెంట్ బరిలో నిలిచేందుకు పెద్ద ఎత్తున ఆశావాహులు ఉన్నప్పటికీ ప్రస్తుతానికి పోటీ తీవ్రంగానే ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిజామాబాద్, జగిత్యాల జిల్లాలోని సీనియర్






నేతలు మాకంటే మాకు అంటూ పార్లమెంట్?పై ఆశలు పెట్టుకున్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, బాల్కోండ నియోజకవర్గం నుండి బరిలోకి దిగిన ముత్యాల సునీల్ రెడ్డి లు ఉన్నారు. ఇప్పుడు వీరిద్దరి విషయంలో ఎవరిని ఫైనల్ చేయాలి అనే అంశం?పై కాంగ్రెస్ పెద్దలు తలలు పట్టుకుంటున్నారు. బీసీ కోటాలో టికెట్ ఆశించిన మాజీ విప్ ఈరవత్రి అనిల్‌కు తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మెన్‌గా నియమించింది రాష్ట్ర ప్రభుత్వం. కానీ ఇటీవల ఆశావాహులుగా ఉన్నా డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, మాజీ విప్ ఈరవత్రి అనిల్ ఇద్దరితో పాటు మరికొందరికి కార్పోరేషన్ పదవులు వరించాయి. దీంతో ఇప్పుడు రేసులో బాల్కొండ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన ముత్యాల సునీల్ రెడ్డి నిజామాబాద్ పార్లమెంట్ టికెట్ ఆశిస్తున్నారు. జీవన్ రెడ్డి, ముత్యాల సునీల్ రెడ్డి ఇద్దరూ ఓసీలు కావటంతో బీసీలకు టికెట్ ఇవ్వాలనే డిమాండ్ తెర పైకి వచ్చింది. కాంగ్రెస్ తరపున మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలితతో పాటు, నగర మాజీ మేయర్ ధర్మపురి సంజయ్,మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి నిజామాబాద్ సీటును ఆశిస్తున్నారు. కాంగ్రెస్ రెండో జాబితా కొలిక్కి వచ్చినా నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఎవరనేది తేలకపోవటంతో కొత్తగా మరికొంత మంది ఆశావహుల పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఇప్పటికే బీజేపీ నుంచి ఎంపీ అరవింద్ ధర్మపురి రెండోసారి టికెట్ దక్కించుకున్నారు. బీఆర్ఎస్ నుంచి నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేరు ఖరారైంది. బీజేపీ జగిత్యాలలో బహిరంగ సభకు ప్రధానిని తీసుకు వస్తే%ా% బీఆర్ఎస్ పార్లమెంటు ఎన్నికలపై సెగ్మెంటు ఎమ్మెల్యేలతో కలిసి సమీక్ష నిర్వహించింది.

ఇక అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల విషయంలో తీసుకున్న పార్ములానే ఇప్పుడు కూడ పాటించాలని భావిస్తుందట కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్తిగా సర్వేల ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేసింది. ఇప్పుడు కూడా అదే ఫార్ములాతో ముందుకు వెళ్లాలని భావిస్తుందట. ఇక ఇప్పుడు నిజామాబాద్ పార్లమెంట్? కోసం చేసిన సర్వేల్లో సునీల్ రెడ్డి ముందజలో ఉండటం, అటు సానుభూతి కూడా కలిసిరావడంతో ముత్యాల సునీల్ రెడ్డి వైపు ఎక్కువ మద్దతు చూపుతోందట. అటు ప్రత్యర్థిగా ఉన్న అరవింద్ ను ఢీ కొట్టాలంటే యువకులకు అవకాశం ఇస్తేనే భాగుంటుందని ఆలోచిస్తున్నారట. ఇదే విషయాన్ని గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటి చేసిన అభ్యర్థులందరు సీఎం రేవంత్?కు కూడ చేప్పారట. ఇక అటు జీవన్ రెడ్డి కూడా సీనియర్ కావడం, పోటీ విషయంలో ఎక్కడా తగ్గడం లేదట. జీవన్ రెడ్డికి నిజమాబాద్ జిల్లా నుండి కేవలం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఒక్కరు తప్ప మిగితా ఎవరు సపోర్ట్ చేయడం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో ఇద్దరి మధ్య టికెట్ రేస్ ఇప్పుడు జిల్లా కాంగ్రెస్?లో కోల్డ్ వార్?గా మారింది. గెలిచే సీటును పంతానికి పోయి ఓడించోద్దంటున్నారట కొందరు నేతలు. ప్రధానంగా ఎంపీ సీటు కోసం ఏఐసీసీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన వారికే టికెట్ దక్కె అవకాశం ఉండటంతో కొందరు ఆశావహులు రేవంత్ రెడ్డి ఆశీస్సులు తమకే ఉన్నాయంటున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో డాక్టరుగా పని చేస్తున్న డాక్టర్ కవితా రెడ్డి కూడ తనకు టికెట్ ఇవ్వాలని లాబీయింగ్ చేస్తున్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను ప్రకటించి కాస్త దూకుడు ప్రదర్శిస్తుంటే.. కాంగ్రెస్ ఇంకా అభ్యర్థి వేటను కొనసాగించడం కోసమేరుపు.

## ప్రభుత్వం గీతా కార్మికులకు గీత కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**కోటగిరి, మార్చి 26, ప్రజా జ్యోతి**
తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం డిమాండ్ కోటగిరి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గీత పనివారి సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ బొమ్మ గాని ధర్మాభిక్షం 13వ వర్ధంతి మంగళవారం సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ తెలంగాణ రాష్ట్ర గీతా పని వాళ్ళ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ విటల్ గౌడ్ మాట్లాడుతూ గీతా కార్మికుల కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు ధర్మ బిక్షంగారని కొనియాడారు వారి చివరి శ్వాస దాకా గీత కార్మికుల కుటుంబం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు కామ్రేడ్ ధర్మ బిక్షం గీత సొసైటీలో ఏర్పాటుకై గీత కార్మికుల సంరక్షణకై ఎన్నో ఉద్యమాలు చేసి కార్మికులక్కుల కోసమై పోరాడిన మహనీయుడు ధర్మబిక్షం విగ్రహం ట్యాంక్ బ్యాండ్ పై నెలకొల్పాలని డిమాండ్ చేశారు తెలంగాణ సాయుధ పోరాట యోధులు ప్రజల మనిషి గీత కార్మికుల కుటుంబాల ఆశాజ్యోతి ధర్మ బిక్షమని అన్నారు ఈ వర్ధంతి సభ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు శ్రీధర్ గౌడ్, వెంకా గౌడ్, పండరి గౌడ్, సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పోతంగల్ చెక్పోస్ట్ వద్ద రెండు లక్షల ఇరవై తొమ్మిది వేల రూపాయలు నగదు పట్టివేత



**కోటగిరి, మార్చి 26, ప్రజా జ్యోతి.**
పొతంగల్ మండల కేంద్రంలోని పొతంగల్ మంజీరా నది చెక్పోస్ట్ వద్ద పోలీసులు రోజువారి తనిఖీలు నిర్వహిస్తుండగా మంగళవారం మహారాష్ట్ర నుంచి ఎన్ హెచ్ 26 బిసి 8001 వెహికల్ ని తనిఖీ చేయగా వెహికల్ యజమాని నాగేస్ షెట్కార్ అనుగొండ నాందేడ్ అను వ్యక్తి నుండి 2 లక్షల 29 వేల రూపాయల నగదును పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని చెక్ పోస్ట్ పోలీస్ సిబ్బంది తెలిపారు. ఆ నగదును బాన్సువాడ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పజెప్పడమైనదన్నారు. ప్రతి వాహనదారుడు 50 వేల రూపాయల కన్నా ఎక్కువ డబ్బులు ఉన్నచో సరైన ఆధారాలు చూయించి వెళ్లాలని వాహనదారులకు కోటగిరి ఎస్ హెచ్ ఓ తెలియజేశారు.

## పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియకు శ్రీకారం

**నిజామాబాద్, ప్రజాజ్యోతి, మార్చి 26 :**
పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్ఐసి హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. నిజామాబాద్ జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు(పీ.ఓ), సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఏ.పీ.ఓ)లను, ఇతర పోలింగ్ అధికారులు (ఓ.పీ.ఓ)లను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. రిజర్వ్ సిబ్బందిని కలుపుకుని జిల్లా పరిధిలోని ఆరు సెగ్మెంట్లకు గాను మొత్తం 7711 మంది పోలింగ్ సిబ్బందిని నియమిస్తూ ర్యాండమైజేషన్ జరిపారు. వీరిలో పీ.ఓలు 2008 మంది ఉండగా, ఏ.పీ.ఓ లు 2056 , ఓ.పీ.ఓలు 3647 మంది ఉన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ విధుల కోసం నియమించబడిన సిబ్బందికి తక్షణమే ఉత్తర్వులు అందజేయాలని అధికారులను ఆదేశించారు.

## ఒక ఎస్ ఐ విలేఖరి పై బూతు పురాణం

*ఇదే నా ఫ్రెండ్లీ పోలీస్..*

*ఎస్సై పై కేసు పెట్టడానికి నిరాకరించిన ఆర్మూర్ సీఐ*

*అవసరమైతే విలేకరుల పైన కేసు పెడతా*

**నిజామాబాద్ మార్చ్ 26( ప్రజా జ్యోతి )**
'ఓరేయ్ బామ్మర్ది.. బాడుకవ్.. లంజ కొడుకా.. అరేయ్.. కాల్చి పాడేస్తా.. నన్నెవరనుకు న్నావ్ రా.. ఎస్సైని.. బంచెత్... నా బిడ్డను ఇచ్చిన అల్లుడిని వేదిస్తావురా..? ఓరేయ్.. ఆర్మూర్ పోలీసులు పీకుతున్నార్రా...? యాడికి రమ్మంటావో చెప్పురా... నీ ఆర్మూర్ నడి రోడ్ మీదికి వంద మంది నీ తీసుకుని వస్తా.. యాడికి రమ్మంటువురా..? నేను ఆదిలాబాద్ అడవి బిడ్డానురా..' అని జగిత్యాల్ జిల్లాకు చెందిన ఓ ఎస్సై రవీందర్ నోటి నుంచి వచ్చిన పచ్చి బూతు మాటలు ఇవి. ఖాకీ డ్రెస్ వేసుకుంటే తాను ఏది చేసినా చెల్లుతుందనే అహంకారంతో ఆ ఎస్సై నోటి నుంచి బూతులు వచ్చాయి.. పోలీసు శాఖనే తలదించుకోవాల్సి ఉంటుంది. పెండ్లి పోలీసు అంటూ ఉన్నతాధికారులు సైతం ఎంతో మర్యాదగా వ్యవహరిస్తుంటే బాధ్యతగల ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జక్కుల రవీందర్ మాట్లాడిన బూతు మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

### ఇంతకు గొడవ ఎందుకు..?

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో పెర్కిట్ ఎమ్మార్ గార్డెన్ వెనుక చందూరి పద్మావతి నూతన భవనం నిర్మిస్తోంది. అయితే.. ఆ ఇంటి నిర్మాణం అనుమతికి విరుద్ధంగా అక్రమ భవన నిర్మాణం చేస్తున్నారని విలేకరులు వెళ్లి ప్రశ్నించడంతో గొడవ ప్రారంభమైనట్లు తెలుస్తోంది. అక్రమ నిర్మాణంపై ఆర్మూర్ మున్సిపల్ కమీషనర్ రాజుకు ఫిర్యాదు చేయడంతో అనుమతులు లేని ఆ భవనాన్ని పరిశీలించారు.

### అక్రమ నిర్మాణంపై చర్యలు

మున్సిపల్ నుంచి తీసుకున్న అనుమతి ప్రకారం భవనాన్ని నిర్మించలేదని కమిష నర్ రాజు అన్నారు. పెర్కిట్ లోని ఎమ్మార్ గార్డెన్ వెనుక చందూరి పద్మావతి మూడు అంతస్తుల భవన నిర్మాణానికి మున్సిపల్ నుంచి అనుమతి పొందారని, గ్రౌండ్ ఫ్లోర్ లో ఏలాంటి కట్టడాలు చేయకుండా పార్కింగ్ కోసం వదలవలిసి ఉంటందనీ ఆయన వివరించారు. మున్సిపల్ ద్వారా తీసుకున్న అనుమతి ప్రకారం కాకుండా దానికి విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగు తున్నాయని ఫిర్యాదులు రావడంతో కమిష నర్ ఎమ్మార్ గార్డెన్ వెనుక నిర్మిస్తున్న కట్టడాన్ని టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనుమతి ప్రకారం మూడంతస్తుల భవనాన్ని నిర్మించాల్సి ఉండగా నాల్గవ అంతస్తులో అక్రమంగా పెంట హౌస్ ను నిర్మించారని మున్సిపల్ అధికారులు గుర్తించారు. మున్సిపల్ అనుమతి ప్రకారం సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేశారన్నారు. అక్రమ నిర్మాణం చేస్తున్న యజమానురాలు పద్మావతికి నోటీసులు పంపించి చర్యలు తీసుకుంటామని విలేకరులకు తెలిపారు. కమిషనర్ రాజు.

### బూతు ఎస్సైపై ఫిర్యాదు చేసిన విలేకరులు..

బూతు పదాలతో తమను దూషించిన ఎస్సై రవీందర్ పై చర్యలు తీసుకో వాలని ఆర్మూర్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు విలేకరులు. అయితే.. డబ్బులు అడిగారని ముందుగా మీ మీద కేసు పెట్టాల్సి వస్తోందని పరోక్షంగా ఆ ఎస్సైకి అనుకూలంగా పోలీసు అధికారులు అవసరమైతే మీ విలేకరులపైనే ఐపీసీ సెక్షన్ 384 కింద కేసు నమోదు చేస్తానని ఆర్మూర్ సీఐ మాట్లాడుతున్నరంటున్నారు విలేకరులు. ఏది ఏమైనా తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందే.. కానీ.. బాధ్యత గల ఎస్సై హోదాలో ఉన్న జక్కుల రవీందర్ శెట్టి మాట్లాడిన బూతు మాటలకు సామాన్యులు సైతం విస్తుపోతున్నారు. ఈ విషయం ఎటువైపు వెళుతుందో వేచి చూడాల్సిందే